# ద్వితీయోపదేశ కాండము 22వ అధ్యాయము

## దయ పవిత్రతలను గూర్చిన ఆజలు

1 నీ సహోదరుని యెద్దుగాని గొఱ్ఱెగాని త్రోవ తప్పిపోవుట చూచిన యెడల నీవు వాటిని చూడనట్లు కన్నులు మూసికొనక
అగత్యముగా వాటిని నీ సహోదరుని యొద్దకు మళ్లింపవలెను. 2 నీ సహోదరుడు నీ దగ్గర లేక పోయినయెడలను, నీవు అతని నెరుగక
పోయిన యెడలను దానిని నీ యింటికి తోలుకొని పోవలెను. నీ సహోదరుడు దాని వెదకుచు వచ్చువరకు అది నీ యొద్దనుండవలెను,
అప్పుడు అతనికి దాని మరల అప్పగింపవలెను. 3 అతని గాడిదను గూర్చియు వస్త్రమును గూర్చియు నీవు ఆలాగుననే చేయవలెను.
నీ సహోదరుడు పోగొట్టుకొనినది ఏదైనను నీకు దొరకినయెడల అతడు పోగొట్టుకొనినది ఏదైనను నీకు దొరకినయెడల అతడు పోగొట్టు
కొనిన దానిని గూర్చి అలాగుననే చేయవలెను; నీవు దానిని చూచి చూడనట్టుగా ఉండకూడదు. 4 నీ సహోదరుని గాడిదగాని యెద్దు
గాని త్రోవలో పడియుండుట నీవు చూచిన యెడల వాటిని చూడనట్లు కన్నులు మూసికొనక వాటిని లేవనెత్తుటకు అగత్యముగా
సహాయము చేయవలెను. 5 స్త్రీ పురుషవేషము వేసికొనకూడదు; పురుషుడు స్త్రీ వేషమును ధరింపకూడదు; అలాగు చేయువారందరు
నీ దేవుడైన యెహోవాకు హేయులు. 6 గుడ్లయినను పిల్లలైననుగల పక్షిగూడు చెట్టుమీదనేగాని నేలమీదనేగాని త్రోవలోగాని నీకు
కనబడిన యెడల తల్లి ఆ పిల్లలనైనను ఆ గుడ్లనైనను పొదిగియున్న యెడల పిల్లలతో కూడ తల్లిని తీసికొనక నీకు మేలు కలుగునట్లును
7 నీవు దీర్ఘాయుష్మంతుడవగునట్లును అగత్యముగా తల్లిని విడిచి పిల్లలనే తీసికొనవచ్చును. 8 క్రొత్త యిల్లు కట్టించునప్పుడు దానిమీద
నుండి యెవడైనను పడుటవలన నీ యింటిమీదికి హత్యదోషము రాకుండుటకై నీ యింటిపైకప్పునకు చుట్టు పిట్టగోడ కట్టింపవలెను.
9 నీవు విత్తు విత్తనముల పైరును నీ ద్రాక్షతోట వచ్చుబడియు ప్రతిష్ఠితములు కాకుండునట్లు నీ ద్రాక్షతోటలో వివిధమైనవాటిని విత్త
కూడదు. 10 ఎద్దును గాడిదను జతచేసి భూమిని దున్నకూడదు. 11 ఉన్నియు జనుపనారయు కలిపి నేసిన బట్టను వేసికొనకూడదు.
12 నీవు కప్పుకొను నీ బట్ట నాలుగు చెంగులకు అల్లికలను చేసికొనవలెను.

**Deuteronomy 22** ***Of humanity towards brethren. Various precepts.*** 22:1 Thou shalt not see the
brother's ox or his sheep go astray, and hide thyself from them: thou shalt in any case bring them again unto thy brother. 22:2
And if thy brother *be* not nigh unto thee, or if thou know him not, then thou shalt bring it unto thine own house, and it shall be
with thee until thy brother seek after it, and thou shalt restore it to him again. 22:3 In like manner shalt thou do with his ass; and
so shalt thou do with his raiment; and with all lost things of thy brother's, which he hath lost, and thou hast found, shalt thou do
likewise: thou mayest not hide thyself. 22:4 Thou shalt not see thy brother's ass or his ox fall down by the way, and hide thyself
from them: thou shalt surely help him to lift *them* up again. 22:5 The woman shall not wear that which pertaineth unto a man,
neither shall a man put on a woman's garment: for all that do so *are* abomination unto the LORD thy God. 22:6 If a bird's nest
chance to be before thee in the way in any tree, or on the ground, *whether they be* young ones, or eggs, and the dam sitting upon
the young, or upon the eggs, thou shalt not take the dam with the young: 22:7 *But* thou shalt in any wise let the dam go, and take
the young to thee; that it may be well with thee, and *that* thou mayest prolong *thy* days. 22:8 When thou buildest a new house,
then thou shalt make a battlement for thy roof, that thou bring not blood upon thine house, if any man fall from thence. 22:9 Thou
shalt not sow thy vineyard with divers seeds: lest the fruit of thy seed which thou hast sown, and the fruit of thy vineyard, be
defiled. 22:10 Thou shalt not plow with an ox and an ass together. 22:11 Thou shalt not wear a garment of divers sorts, *as* of
woollen and linen together. 22:12 Thou shalt make thee fringes upon the four quarters of thy vesture, wherewith thou coverest
*thyself.*

## కన్యాత్వమునకు సంభంధిత అపరాధములు

13 ఒకడు స్త్రీని పెండ్లిచేసికొని ఆమెను కూడిన తరువాత ఆమెను ఒల్లక ఆమెమీద అవమానక్రియలు మోపి 14 ఆమె
చెడ్డదని ప్రచురపరచి – ఈ స్త్రీని నేను పరిగ్రహించి యీమె దగ్గరకు వచ్చినప్పుడు ఈమెయందు కన్యాత్వము నాకు కనబడలేదని
చెప్పిన యెడల 15 ఆ చిన్నదాని తల్లిదండ్రులు ద్వారమందున్న ఆ ఊరి పెద్దల యొద్దకు ఆ చిన్నదాని కన్యాత్వ లక్షణములను తీసికొని
రావలెను. 16 అప్పుడు ఆ చిన్నదాని తండ్రి – నా కుమార్తెను ఈ మనుష్యునికి పెండ్లి చేయగా 17 ఇదిగో ఇతడీమె నొల్లక – నీ
కుమార్తెయందు కన్యాత్వము నాకు కనబడలేదనియు అవమానక్రియలు చేసినదనియు ఆమెమీద నింద మోపెను; అయితే నా కుమార్తె
కన్యాత్వమునకు గురుతులివే అని పెద్దలతో చెప్పి పట్టణపు పెద్దల యెదుట ఆ బట్టను పరచవలెను. 18 అప్పుడు ఆ ఊరి పెద్దలు ఆ
మనుష్యుని పట్టుకొని శిక్షించి నూరు వెండి రూకలు అపరాధముగా వానియొద్ద తీసికొని19 ఆ చిన్నదాని తండ్రికియ్యవలెను. ఏలయనగా
అతడు ఇశ్రాయేలీయురాలైన కన్యకను అవమానపరచియున్నాడు. అప్పుడామె అతనికి భార్యయై యుండును; అతడు తాను బ్రదుకు
దినములన్నిటను ఆమెను విడువకూడదు. 20 అయితే ఆ మాట నిజమైన యెడల, అనగా ఆ చిన్నదానియందు కన్యకా లక్షణములు

కనబడని యెడల 21 వారు ఆమె తండ్రి యింటి యొద్దకు ఆ చిన్నదానిని తీసికొని రావలెను. అప్పుడు ఆమె ఊరివారు ఆమెను రాళ్లతో
చావగొట్టవలెను. ఏలయనగా ఆమె తన తండ్రి యింట వ్యభిచరించి ఇశ్రాయేలీయులలో దుష్కార్యము చేసెను. అట్లు చెడుతనమును
మీ మధ్యనుండి మీరు పరిహరించుదురు. 22 ఒకడు మగనాలితో శయనించుచుండగా కనబడిన యెడల వారిద్దరు, అనగా ఆ స్త్రీతో
శయనించిన పురుషుడును ఆ స్త్రీయునుచంపబడవలెను. అట్లు ఆచెడుతనమును ఇశ్రాయేలులో నుండి పరిహరించుదురు. 23 కన్యకయైన
చిన్నది ప్రధానము చేయబడిన తరువాత ఒకడు ఊరిలో ఆమెను కలిసికొని ఆమెతో శయనించిన యెడల 24 ఆ ఊరి గవినియొద్దకు
వారిద్దరిని తీసికొనివచ్చి, ఆ చిన్నది ఊరిలో కేకలు వేయకయున్నందున ఆమెను, తన పొరుగువాని భార్యను అవమానపరచినందున
ఆ మనుష్యుని రాళ్లతో చావగొట్టవలెను. అట్లు ఆ చెడుతనమును మీలోనుండి పరిహరించుదురు. 25 ఒకడు ప్రధానము చేయబడిన
చిన్నదానిని పొలములో కలిసికొనినప్పుడు ఆ మనుష్యుడు ఆమెను బలిమిని పట్టి ఆమెతో శయనించిన యెడల ఆమెతో శయనించిన
మనుష్యుడు మాత్రమే చావవలెను. 26 ఆ చిన్నదాని నేమియు చేయకూడదు, ఆ చిన్నదానియందు మరణపాత్రమైన పాపము లేదు.
ఒకడు తన పొరుగు వానిమీదికి లేచి ప్రాణహాని చేసినట్టే యిది జరిగినది. 27 అతడు ఆమెను పొలములో కలిసికొనగా ప్రధానము
చేయబడిన ఆ చిన్నది కేకలు వేసినను ఆమెకు రక్షకుడు లేకపోయెను. 28 ఒకడు ప్రధానము చేయబడని కన్యకమైన చిన్నదానిని కలిసి
కొని ఆమె పట్టుకొని ఆమెతో శయనింపగా వారు కనబడిన యెడల 29 ఆమెతో శయనించినవాడు ఆ చిన్నదాని తండ్రికి ఏబది వెండి
రూకలిచ్చి ఆమెను పెండ్లిచేసికొనవలెను. అతడు ఆమెను అవమానపరచెను గనుక అతడు తాను బ్రదుకు దినములన్నిటను ఆమెను
విడిచిపెట్టకూడదు. 30 ఎవడును తన తండ్రి భార్యను పరిగ్రహింపకూడదు, తన తండ్రి విప్పతగిన కోకను విప్పకూడదు.

***Against impurity.***22:13 If any man take a wife, and go in unto her, and hate her, 22:14 And give occasions of speech
against her, and bring up an evil name upon her, and say, I took this woman, and when I came to her, I found her not a maid:
22:15 Then shall the father of the damsel, and her mother, take and bring forth *the tokens of* the damsel's virginity unto the elders
of the city in the gate: 22:16 And the damsel's father shall say unto the elders, I gave my daughter unto this man to wife, and he
hateth her; 22:17 And, lo, he hath given occasions of speech *against her,* saying, I found not thy daughter a maid; and yet these
*are the tokens of* my daughter's virginity. And they shall spread the cloth before the elders of the city. 22:18 And the elders of
that city shall take that man and chastise him; 22:19 And they shall amerce him in an hundred *shekels* of silver, and give *them*
unto the father of the damsel, because he hath brought up an evil name upon a virgin of Israel: and she shall be his wife; he may
not put her away all his days. 22:20 But if this thing be true, *and the tokens of* virginity be not found for the damsel: 22:21 Then
they shall bring out the damsel to the door of her father's house, and the men of her city shall stone her with stones that she die:
because she hath wrought folly in Israel, to play the whore in her father's house: so shalt thou put evil away from among you.
22:22 If a man be found lying with a woman married to an husband, then they shall both of them die, *both* the man that lay with
the woman, and the woman: so shalt thou put away evil from Israel. 22:23 If a damsel *that is* a virgin be betrothed unto an
husband, and a man find her in the city, and lie with her; 22:24 Then ye shall bring them both out unto the gate of that city, and
ye shall stone them with stones that they die; the damsel, because she cried not, *being* in the city; and the man, because he hath
humbled his neighbour's wife: so thou shalt put away evil from among you. 22:25 But if a man find a betrothed damsel in the
field, and the man force her, and lie with her: then the man only that lay with her shall die: 22:26 But unto the damsel thou shalt
do nothing; *there is* in the damsel no sin *worthy* of death: for as when a man riseth against his neighbour, and slayeth him, even
so *is* this matter: 22:27 For he found her in the field, *and* the betrothed damsel cried, and *there was* none to save her. 22:28 If a
man find a damsel *that is* a virgin, which is not betrothed, and lay hold on her, and lie with her, and they be found; 22:29 Then
the man that lay with her shall give unto the damsel's father fifty *shekels* of silver, and she shall be his wife; because he hath
humbled her, he may not put her away all his days. 22:30 A man shall not take his father's wife, nor discover his father's skirt.